## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుర్రా



**ఉలవపాడు శిఖర జనసాక్షి:** ఉలవపాడు మండలం చాగోళ్లు గ్రామం ఇందిరానగర్‌లో ఊట్ల శంకరరావు-రాజేశ్వరిల కుమారుడు వేణుగోపాల్ -స్వాతిల వివాహ కార్యక్రమంలో మాజీ శాససభ్యులు కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న సత్యనారాయణరెడ్డిని పరామర్శించిన బుర్రా



**కందుకూరు శిఖరజనసాక్షి:** నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న రాష్ట్ర కార్యదర్శి జిల్లాసెంట్రల్ బ్యాంకు మాజీ చైర్మన్,కందుకూరు నియోజకవర్గం పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని గురువారం మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు.బుర్రా మధుసూదన్‌యాదవ్,వెంకటగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయుకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గం అన్నారు.కూటమిపాలనలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి నాయకులు పెట్టించే అక్రమ కేసులకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,ఎవరూ భయపడటం లేదన్నారు.సత్యనారాయణ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారు తెలిపారు.సత్యనారాయణ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక రీచ్‌ను పరిశీలించి అక్కడ జరుగు తున్న అవినీతిపై ప్రశ్నించారని,కూటమి నాయకుల అవినీతి,అక్రమాలను,ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు, కేస్‌తో సంబం ధంలేని సెక్షన్లు నమోదు చేసి సత్యనారాయణ రెడ్డిని జైలుకు పంపండం దుర్మార్గమని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు పాలనలో వైసీపీ నాయకులు,కార్యకర్తల మీద అక్రమ కేసులు,తప్పుడు సెక్షన్‌లు ఎలా పెట్టాలో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో కూడా పైనుండే చెబుతున్నారని పేర్కొన్నారు.పోలీసులు కూటమి నాయకులు చెప్పిన విధంగా ఫిర్యాదు తీసుకొని సెక్షన్లు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేస్తున్నారు టీడీపీ నేతలు చేస్తున్న ఆకృత్యాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నా చంద్రబాబు నాయుడు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు.కూటమి నాయకులకు ఒక న్యాయం,వైసీపీ నాయకులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.సత్యనారా యణరెడ్డి వైసీపీ యాక్టివ్‌గా పని చేస్తూ కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎదిరిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు.కూటమి పాలనలో అన్యాయాలకు పాల్పడేవారికి రేపు అనేది ఒకటి ఉందని నాయకులు మర్చిపోవచ్చు కానీ అధికారులు మర్చిపోవద్దు అని అన్నారు.అధికారులు రిటైర్ అయినా సరే మీ అక్రమాలు మీద విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోరాడడం మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మాకు ఇచ్చిన ధైర్యం మని,కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచి పోరాడతామని తెలియజేశారు.కామిరెడ్డి సత్యనా రాయణరెడ్డి మీద జరిగిన దాడి,ఆయన మీద నమోదు చేసిన అక్రమ కేసులను ఖండిస్తున్నట్లు తెలిపారు.

## వైభవోపేతంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ధ్వజస్థంభ బంగారు తాపడ సంప్రోక్షణ మహోత్సవం

### ధ్వజస్తంభానికి బంగారు తాపడం చేయించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దంపతులు-కన్నుల పండువగా సాగిన కార్యక్రమం
















**నెల్లూరు శిఖర జనసాక్షి:** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతుల సౌజన్యంతో నెల్లూరు రూరల్ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభ బంగారు తాపడం సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.గురువారం ఉదయంవేద మంత్రోచరణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దంపతులు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆహ్వానం పలికారు.అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించారు.అనంతరం బంగారు తాపడం చేయించిన ధ్వజస్తంభాన్ని ఆ విష్కరించగా ధగధగ మెరుపులతో



అద్భుతంగా దర్శనమి చ్చింది.భక్తులు తన్మయత్వం చెందారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఆలయ ధ్వజస్తంభానికి బంగారు తాపడం చేయించడం తమ అదృష్టం అన్నారు.అమ్మవారి దయతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.గతేడాది జులైలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట చేపట్టామని,8 నెలలకే ధ్వజస్తం భానికి బంగారు తాపడం చేయించడం హర్షనీయమ న్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.నెల్లూరు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ధ్వజ స్తంభానికి బంగారు తాపడం చేయించిన వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. స్వామివారి కటాక్షం వారి పై ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,ఆలయ ఈఓ,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు శిఖర జనసాక్షి:** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో శ్రీ కోదండ రామస్వామి వారి శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా స్వామివారి రథోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై శ్రీరామ్ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి వారి ఆశీస్సులతో కోవూరు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.భక్తులతో కలిసి రథాన్నిలాగుతూ ఆధ్యా



త్మిక ఉత్సాహాన్ని పంచుకున్నారు.రథోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్య



తకు,ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక గా నిలిచిందని ఆమె తెలిపారు.ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,గ్రామ పెద్దలు.భక్తులు పాల్గొన్నారు.

